# 6

# దేవునియందు వృద్ధిచెందుట

## (1 థెస్సలొనీకయులకు 3:9-13)

థెస్సలొనీకయాలోని నూతన క్రైస్తవుల విశ్వాసము మరియు ప్రేమలను గూర్చిన శుభవార్త స్వీకరించుట ఏథెన్సులో ఉన్న పౌలుకు ఉత్తేజభరితముగా ఉన్నది. పౌలు హింసించబడుచున్న ఈ నూతన క్రైస్తవుల శ్రేయస్సును గూర్చి చాలా లోతైన చింత కలిగినవాడైయున్నాడు. అతని లోతైన చింతన తిమోతి థెస్సలొనీకయాలో ఈ నూతన క్రైస్తవులతో కొంతకాలము గడిపిన తరువాత తాను తీసుకొని వచ్చిన ప్రోత్సాహకరమైన సమాచారముతో తొలిగించబడింది.

పౌలు యొక్క ప్రతిస్పందన ఏమిటి? ఆయన ఎంతో కృతజ్ఞుడైయున్నాడు, మరియు అట్టి కృతజ్ఞతను వారికి వ్యక్తపరచిన తరువాత వృద్ధిచెందుతున్న ఆ పరిశుద్ధుల యొక్క భవిష్యత్ పై దృష్టిసారించాలనుకున్నాడు. జీవిత కాలమంత ఉండునటువంటి పరిణితిపై ఈ భవిష్యత్తు దేవునిచే పోషించబడాలనుకున్నాడు. ఆయన కేవలము ఈ లక్ష్యాలను గూర్చి ఆలోచించుటయే కాకుండా, వాటిని గూర్చి దేవునికి ప్రార్థించాడు. ఇప్పుడు వారు ప్రోత్సహించబడులాగున ఆయన తన ప్రార్థనలను గూర్చి థెస్సలొనీకయులు తెలుసుకోవాలని కోరుకున్నాడు.

ప్రారంభ శతాబ్దపు క్రైస్తవ్యమును గూర్చిన మాదిరిని మనము చదువుతూ, ధ్యానం చేయుచుండగా, అప్పటి క్రైస్తవులను గూర్చి పౌలు యొక్క చింతను మరియు నేడు మన తోటి క్రైస్తవులను గూర్చిన మన సొంత ఆలోచనలతో పోల్చవచ్చును. యితరులు అభివృద్ధి చెందడానికి ఉపయోగపడే క్రైస్తవ విధానమును మనమెట్లు అభ్యసించగలము?

### కృతజ్ఞతా పూర్వకముగా ప్రార్థించుడి (3:9, 10బి)

పౌలు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచుండగా థెస్సలొనీకయలోని క్రైస్తవులు విశ్వాసములోను, ప్రేమలోను కొనసాగుతున్నారనే శుభవార్త పౌలును మాట్లాడకుండనట్టు చేసింది. పౌలు చిన్న బిడ్డలవంటివారైన ఆ క్రైస్తవులు సజీవంగా ఉన్నారని మరియు ఎదుగుచున్నారని ఎరిగినటువంటి సంతోషములో ముంచివేయబడ్డాడు: "మేము మీ ముఖము చూచి మీ విశ్వాసములో ఉన్న లోపమును తీర్చునట్లు అనుగ్రహించుమని రాత్రింబగళ్లు అత్యధికముగా దేవుని వేడుకొనుచుండగా, మన దేవునియెదుట మిమ్మునుబట్టి మేము పొందుచున్న యావత్తు ఆనందము నిమిత్తము దేవునికి తగినట్టుగా కృతజ్ఞతాస్తుతులు ఏలాగు చెల్లింపగలము?" (3:10).

నిజమైన దేవునిని అనుసరించని లేదా ఆయన విలువలను స్వీకరించలేని ప్రజలుగల పట్టణములో నివసించుచున్న ఈ నూతన క్రైస్తవుల గుంపు యొక్క శ్రేయస్సును గూర్చి పౌలు బహుగా చింతించుచున్నాడు. దీనికి అదనముగా, ఎవరైతే ఆ పట్టణముచే అంగీకరించబడిన మతాన్ని విడిచిపెట్టిరో వారు తరచుగా వారి కుటుంబమునుండి – మరియు తక్కిన సమాజమునుండి వెలివేయబడ్డారు. వారు చేసిన మతసంబంధమైన నిర్ణయము వారి యొక్క స్నేహము, ఉద్యోగము, మరియు పౌరసత్వ లాభాలు దెబ్బతిన్నాయి. అయినను వారిని

యింకా విశ్వాసులుగా కనుగొనుట పౌలుకు ఎంతో గొప్ప ఉపశమనము. ఈ క్రైస్తవులను బలమైన వారిగా ఉంచుచున్నదేది? వారు తమ్మును తాము దేవునికి లోపరుచుకొనుట, వారి విశ్వాసము, మరియు వారిని ప్రేమించుచున్నవారి ప్రోత్సాహము వారిని బలపరచింది.

మన జీవితములోను మరియు యితరుల జీవితములోను కలిగిన ఎన్ని ఆశీర్వాదములకు మనము కృతజ్ఞులమైయుండవలెనో గమనించినప్పుడు, కొన్నిసార్లు మనకు మాటలు ఉండవు; కాని ఏమైనను మనము ప్రార్థించాలి: "యెడతెగక ప్రార్థన చేయుడి; ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి" (5:17, 18). దేవుడు కృతజ్ఞతాపూర్వకమైన ప్రార్థనలు మన జీవితములగుండా ప్రవహించాలని కోరుకొనుచున్నాడు!

## భవిష్యత్తు వృద్ధి కొరకు ఆలోచన చేయుడి (3:10బి)

పౌలు ఈ థెస్సలొనీకయుల యొక్క గత విశ్వాసముకొరకును మరియు ప్రస్తుత సంక్షేమం కొరకు ప్రార్థించుటకు సంతోషించుచున్నాడు. కానీ ఆయన వారి భవిష్యత్ వృద్ధిపై లోతైన ఆసక్తిగలిగినవాడైయున్నాడు. దీనినిబట్టి పౌలు థెస్సలొనీకయాలో సహోదరులతో కూడ తిరిగి చేరి వారి విశ్వాసములో లోపమును "తీర్చునట్లు" అవకాశము కొరకు నిత్యము ఎడతెగక ప్రార్థన చేసాడు (3:10బి).

క్రైస్తవుల అభివృద్ధి కొరకు ముందుగానే ఆలోచించాలి – మన కొరకు మరియు – యితరులకొరకు. ప్రస్తుత గుణములను మరియు సామర్థ్యములను అంచనా వేయునప్పుడు, అభివృద్ధి చెందుటకు వాక్యమును ఏ విధముగా అన్వయింపచేయవలెనో నిర్ణయించవచ్చు. ఈ పత్రిక వ్రాసిన సమయంలో, వ్యక్తిగతముగా దర్శించుటయనేది చాలా అసాధ్యమైనదిగా యుండేది; అటువంటి వ్యక్తిగత సందర్శన సాధ్యమయ్యేంతవరకు థెస్సలొనీకయాలో ఉన్న క్రైస్తవులకు సహకరించుటకు పత్రిక ఒక మార్గమైయుంది. ఈ మొదటి పత్రికలో మిగిలిన భాగమును మరియు థెస్సలొనీకయులకు వ్రాసిన రెండవ పత్రికను పరిశీలించుటవలన ఈ క్రైస్తవులలో కొరతగా ఉన్నవాటిని గూర్చి ఒక అంతర దృష్టిని కలిగియుందుము.

## దేవుని చిత్తమును మీ జీవితమును పాలించనియ్యుడు (3:11)

పౌలు ఈ సహోదరులతో యుండాలనుకున్నంతగానే, తాను ఏ విధముగా అక్కడయుండాలో దేవుడు నిర్ణయించాలని యిష్టపడుచున్నాడు: "మన తండ్రియైన దేవుడును మన ప్రభువైన యేసును మమ్మును నిరాటంకముగా మీయొద్దకు తీసికొనివచ్చును గాక" (3:11). దేవునిని సేవించుటకైన యితర అవకాశములు బహుశ పౌలు థెస్సలొనీకయాకు రాకుండునట్లుగా ఆటంకపరచియుండవచ్చు, కానీ దేవుని సంకల్పము ప్రకారము నడుచుకొనుటకు ఆయన యిష్టపడిన వాడైయున్నాడు.

అదేవిధముగా, మన ప్రణాళికలు కూడ మన ఉద్దేశములతో కాక దేవుని సంకల్పమును మనస్సులో యుంచుకొని చేయవలెను. యాకోబు 4:15 ప్రకారము, మనము ఈ విధముగా చెప్పవలసినవారమైయున్నాము, "ప్రభువు చిత్తమైతే మనము బ్రదికియుండి ఇది అది చేతుమని చెప్పుకొనవలెను." ప్రతివిషయములోను దేవుని సంకల్పము నెరవేర్చబడులాగున మనము ఆలోచన చేయవలెను, ప్రార్థించవలెను, మాట్లాడవలెను, మరియు నడుచుకొనవలెను. మనము అలాగు చేద్దామా? ప్రయత్నించుదము రండి!

## ప్రేమ, ప్రేమ, ప్రేమ (3:12)

ఈ థెస్సలొనీకయులు ప్రేమగలవారని చెప్పబడింది. వారు ప్రేమతో నిండి యుండాలని పౌలు ప్రార్థించాడు మరియు వారు ప్రేమతో పొంగిపొర్లినవారైయుండాలని తాను కోరుకున్నట్టుగా వారికి చెప్పాడు! వారి ప్రేమను గూర్చిన శుభవార్త తనకు ఆదరణ మరియు ఆనందమును తెచ్చి పెట్టిందని పౌలు వారికి చెప్పాడు (3:6, 7). అంతేగాక ఆయన వారు ఒకరినొకరు ప్రేమించుటయనే గొప్ప కార్యమును చేయుచున్నారని వారికి చెప్పాడు (4:9, 10). యింకను, ఈ నూతన క్రైసతవులు ప్రేమలో అభివృద్ధిపొంది వర్ధిల్లునట్లు ప్రార్థన చేసాడు (3:12). ప్రేమయనేది క్రైస్తవుల జీవితమునకు తప్పక ప్రాణాధారమైయుండవలెననునది దీని యొక్క అర్థమైయుండవచ్చు! ప్రేమకు ప్రత్యమ్నాయమైనది ఏదీ లేదు!

క్రొత్త నిబంధన దేవుని ప్రేమను నొక్కి చెప్పుచున్నది, దేవుని ప్రజలు, దేవుని ప్రేమను ప్రతిబింబించాలని అది బోధించుచున్నది. యోహాను ఈ విధముగా వ్రాసాడు, "దేవుడు ప్రేమా స్వరూపియైయున్నాడు; ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు, దేవుడు వానియందు నిలిచియున్నాడు" (1 యోహాను 4:16బి). క్రీస్తు ప్రేమను పోలిన ప్రేమను కలిగియుండుటయనేది క్రీస్తును అనుసరించువారికి గుర్తుగా యుంటుందని యేసు స్పష్టము చేసాడు: "మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనినిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను" (యోహాను 13:34, 35).

దేవుని యొక్కయు మరియు క్రీస్తు యొక్కయు ప్రేమ మరియు దేవుని యొక్క ప్రజల జీవితాలలో ఆ ప్రేమ ప్రతిబింబించుటయనేవి మనము – చదవవలసిన మరియు అన్వయించుకొనవలసిన విషయాలు! ఈ విషయాలు నూతన క్రైస్తవులకును మరియు స్థిరపడిన క్రైస్తవులకును క్రైస్తవ గుణగణాలలో భాగమై ఉండాలని బోధించవలెను. ప్రతి క్రైస్తవుడు కూడ క్రీస్తు యొక్క పోలికలో భాగముగా ప్రేమను వృద్ధిచేసుకొనవలెను. మన ప్రేమయనేది సహోదరి మరియు సహోదరులు అనుభవించవలెను మరియు మనము నివసించుచున్న మరియు కలసి జీవించుచున్న క్రైస్తవేతరులు అట్టి ప్రేమను చూడాలి.

## హృదయమందు శుద్ధులైయుండుడి (3:13)

13వ వచనము ముందు వచనములోని పొంగిపొర్లుచున్న ప్రేమకు సమీపముగా ఉంది. ఒకవేళ హృదయాలను ప్రేమతో నింపినట్టయితే చెడ్డ తలంపులను కలిగియున్నందుకు మనమెప్పుడునూ నిందించబడము, ఎందుకనగా మనము దేవుని తలంపులను – వ్యక్తపరస్తూ మనలో ప్రదర్శింపచేస్తూ ఉన్నాము. దేవుడు "మన హృదయములను పరీక్షించునని" ఈ క్రైస్తవులకు అప్పటికే చెప్పబడింది (2:4). మనము తరుచూ తప్పులు చేస్తుంటాము మరియు మంచి పనులను నిర్లక్ష్యము చేస్తుంటాము, అందునిమిత్తం మనం క్షమించబడుదుము, కాని దేవుడు మన హృదయాలు ప్రేమతో నింపబడాలని కోరుకుంటున్నాడు. "మన ప్రభువైన యేసు తన పరిశుద్ధులందరితో వచ్చినప్పుడు మన తండ్రియైన దేవుని యెదుట మీ హృదయములను పరిశుద్ధత విషయమై అనింద్యమైనవిగా ఆయన స్థిరపరచవలెనని" కోరుకొనుచున్నాడు.

థెస్సలొనీకయులు ఏ విధముగా యేసు రాకడ కొరకు సిద్ధపడుతున్నారు? యిది చాలా ముఖ్యమైన ప్రశ్న! యేసు రాకడకొరకు సిద్ధపడుటయనేది క్రైస్తవుడగుటలో భాగము (1:10).

అంతేకాక క్రైస్తవులందరు తిరిగి కలుసుకొనబోయే ఆనందకరమైన ఐక్యతలో భాగము (2:19, 20). 3:13వ వచనములో క్రీస్తు రాకడ పరిశుద్ధులను ఒక చోట చేర్చుటకును మరియు క్రీస్తు వచ్చినప్పుడు దేవుని పరిశుద్ధతను పంచుకొనుటకైన సమయముగా వర్ణించబడింది (3:13).

"అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమీయులకు 3:23). గనుక చెడుగుతో దేవుడు జీవించడని కూడ ఎరుగుదుము: "నీవు దుష్టత్వమును చూచి ఆనందించు దేవుడవుకావు చెడుతనమునకు నీయొద్ద చోటులేదు" (కీర్తనలు 5:4).

మన స్వనీతివలన మనము పరిశుద్ధ పరచబడలేదని ఎరుగుదుము. దేవుని పరిశుద్ధతలో పాల్పొంపులు పొందునట్టు దేవుడు అనుగ్రహించిన యేసు బలిపై మనం ఆధారపడాలి, "ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" (2 కొరింథీయులకు 5:21). క్రీస్తు వచ్చినప్పుడు కేవలము యేసు ద్వారానే మన హృదయములు దేవుని పరిశుద్ధతను పంచుకొనగలవు. ఈ థెస్సలొనీకయులవలే, మనము హృదయములను పరిశుద్ధతలో స్థిరపరచుటకై తప్పక దేవునిపై ఆధారపడవలెను.

## ముగింపు

ఈలాంటి కదలికలో ఉన్న వేరొక రచనను మనం ఊహించుట కష్టమైనది, గత ఆశీర్వాదములకొరకు క్రైస్తవ స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు, మరల కలిసి ఉండుటకు గల వారి కోరిక, మరియు ఎవరి యొద్దనుండి విడిపోయిరో వారి ధన్యకరమైన గమ్యముకొరకు వారు ఆశించారు. ఈ ఆలోచనలను మనము గ్రహించి వాటిని స్వీకరించి వాటిని మన ఉన్న సహోదరులకు, లేదా మనము ఎవరి యొద్దనుండియైతే విడిపోయామో వారికి అన్వయించుట ప్రారంభించినయెడల, అప్పుడు ఇది వారికిని మరియు మనకును గొప్ప ప్రయోజనాలను చేకూర్చును.

3:9–13 గల వచనాలను మరలా నిధానముగా చదవండి. ఈ వచనాలను జాగ్రత్తగా ఆలోచించు, ఈ ఆలోచనలను నిత్యము మీ ప్రార్థనలో ఉపయోగించండి, మరియు సహోదరులను గూర్చి మీరు ఏవిధముగా ఆలోచించుచున్నారో, మరియు ప్రార్థించుచున్నారో వారికి తెలియనియ్యుడి, యిట్టి విధానము మార్పును తేగలదు! ఇది హృదయములను కదిలించును, వైఖరిని మార్చును, ఇది మంచి క్రియలను బయటికి తెచ్చును, మరియు ఇది సహోదరులు ఎదుగుటకును మరియు విశ్వాసులై నిలిచియుండుటకును సహకరించును.